## పాఠము- 33

# ఒక్క అల్లాహ్‌నే నమ్ముకోవలెను

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా ప్రబోధించెను:

وَعَلَى اللهِ فَتَوَكَّلُوٓا إِن كُنتُم مُّؤْمِنِينَ

"మీరు నిజంగా విశ్వసించిన వారైతే ఒక్క అల్లాహ్‌నే నమ్ముకోండి." (5:23)

إِنَّمَا الْمُؤْمِنُونَ الَّذِينَ إِذَا ذُكِرَ اللهُ وَجِلَتْ قُلُوبُهُمْ وَإِذَا تُلِيَتْ عَلَيْهِمْ ءَايَٰتُهُۥ زَادَتْهُمْ إِيمَٰنًا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ

"అల్లాహ్‌ను ప్రస్తావించినప్పుడు నిజమైన విశ్వాసుల హృదయాలు కంపిం చును. వారి సమక్షములో అల్లాహ్ ఆయత్‌లు పఠించినప్పుడు వారి విశ్వాసము పెరుగును. వారు తమ ప్రభువు పట్ల నమ్మకము కలిగి ఉంటారు." *(8:02)*

يَٰٓأَيُّهَا النَّبِيُّ حَسْبُكَ اللهُ وَمَنِ اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِينَ

"ఓ ప్రవక్తా! నీకు, నిన్ను అనుసరిస్తున్న విశ్వాసులకు అల్లాహ్‌యే చాలు." *(8:64)*

وَمَن يَتَوَكَّلْ عَلَى اللهِ فَهُوَ حَسْبُهُۥٓ

"ఎవరైతే అల్లాహ్‌ను నమ్ముకుంటారో వారికి అల్లాహ్‌యే చాలును." *(65:03)*

హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి అల్లాహు అన్హుమా) ఈ విధముగా తెలిపెను: ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలాంను అగ్నిలో వేసినప్పుడు ఆయన ఇలా అన్నారు:

حَسْبُنَا اللهُ وَنِعْمَ الْوَكِيلُ

"నాకు అల్లాహ్‌యే చాలును. ఆయనే ఉత్తమ కార్యసాధకుడు." అదే విధముగా ప్రజలు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో,

"అవిశ్వాసులు మీపై దండయాత్రకు సైన్యము సమకూర్చుకొనిరి "మీరు వారికి భయపడండి అని చెప్పారు. కాని ఆ సమయంలో ప్రవక్త (స) వారితో తలపడినప్పుడు ఆయన విశ్వాసము ఇంకా పెరిగి ఆయన ఇలా అన్నారు:

حَسْبُنَا اللّٰهُ وَنِعْمَ الْوَكِيْلُ ﴿١٧٣﴾

**"మాకు అల్లాహ్‌యే చాలును. ఆయనే ఉత్తమ కార్యసాధకుడు"** ***(3:173)***

## దీనిలో 6 ప్రకరణములు కలవు

1. ఒక్క అల్లాహ్‌నే నమ్ముకొనుట ఇస్లాం విధి.
2. ఇది విశ్వాస నిబంధన.
3. వాక్యము (8:2) భావము (విశ్వసించిన వారి గుణములు) తెలుప బడెను.
4. "వారు తమ ప్రభువు పట్ల నమ్మకము కలిగి ఉంటారు"కు భావము విశదీకరించబడెను.
5. వాక్యము (65:3) భావము (అల్లాహ్‌నే నమ్ముకొనువారికి అల్లాహ్‌యే చాలును.)
6. వాక్యము (నాకు అల్లాహ్‌యే చాలును. ఆయనే ఉత్తమ నేర్పరి)కు గల ప్రాముఖ్యత తెలుపబడెను. అల్లాహ్‌కు ఇద్దరు స్నేహితులు. ఇబ్రాహీమ్ (అలై), ముహమ్మద్ (సఅసం).